# కల్పన

పాపనెత్తుకుని పోర్టర్ వెనకాలే ఓవర్ బ్రిడ్జి ఎక్కిన కళ్యాణి వెనక్కి తిరిగి చూసి "అదేమిటే అలా వెళతావ్, దోవ ఇటు" అంది.

అక్క పిలుపు విని ప్రస్తుతం లోకి వచ్చిన రాధిక అక్క వెనకాలే వెళ్లింది. స్టేషన్ నుంచి ఇంటికి రాగానే అడిగింది కళ్యాణి.

"ఏమే రాధా, గోపాలం రాలేదేం? నిన్ను దిగబెట్టినట్టూ ఉంటుంది ఇక్కడ రెండు రోజులున్నట్టు ఉంటుంది. కూడా రమ్మన పోయావా?"

"ఏమిటో నక్కా, ఆయన సంగతి నాకేం నచ్చడం లేదు."

ఏడుపు మొహం పెట్టింది రాధిక.

చెల్లెలి ముఖంలో చీకటి చూసి ఎరుగని కళ్యాణి ఎందుకలా అడిగానా అని బాధపడింది. ఇంతలో కరుణ రావడమూ – పాపని ఎత్తుకోవడమూ ఏదో కబుర్లు అయిపోయాయ్. మర్నాడు కరుణ ఆస్పత్రికి వెళ్లిపోయాక రాధిక మనసులోని బాధ బయట పెడితేగాని మనసు తేలిక పడదని తెలుసుకుని అడిగింది. 'ఏం రాధా ఏం జరిగింది?'

"ఏం చెప్పనక్కా! ... ఈ మధ్య నీమరిది ప్రవర్తన ఏమీ బాగా లేదు. వాళ్ల ఆఫీసులో గ్రేస్ అని ఓ టైపిస్టు అమ్మాయి ఉంది. కులాసాగా కబుర్లు చెప్పగలదు. ఆమెకూ, ఈయనకూ మధ్య ఏదో ప్రేమాయణం జరుగుతోంది.

"పండక్కి మా ఆడబడచు రేఖా ఆమె భర్త మురళీ వచ్చారు.

వారిద్దరికీ, మర్యాదలూ, ముద్దు ముచ్చటలూ, చూట్టానికి కూడా ఆయనకు తీరిక చిక్క లేదు. ముక్కనుమ మర్నాడు సాయంకాలం వంట గదిలో ఏదో పనులు చేసుకుంటున్నాను. అత్తయ్యగారు పురాణానికి వెళ్లేరు. పండగ కాగానే మురళీ వెళ్లిపోయారు.

"వదినా నీఓర్పు చాలా మెచ్చుకోదగింది. నీలాంటి భార్య దొరకడం అన్నయ్య అదృష్టం."

"ఆయన జయరాం లేమా... వాళ్లన్నయ్య ఇన్సూరెన్స్‌లో పెద్ద ఆఫీసర్. అతను చేయిస్తానన్నాడు ఈ బదిలీ ... ఇంతకీ వాళ్లాయన దగ్గరకు మీ చెల్లెలు వెళ్లిపోతే నీకు దిగులెందుకు? భర్తను తనవాణ్ణి చేసుకునే చాకచక్యం ఆడదాని కుండాలి."

మరో నాలుగు రోజులకి రాధిక ఉత్తరం రాసింది. కరుణ ముందు చదివి ఇంట్లోకి వచ్చి అడిగాడు "కల్పన ఎవరూ?"

"ఇంతకీ ఏం రాసింది?"

గ్రేస్‌కు బదిలీ అయిపోయిందిట. అంతా కులాసా అని రాసింది. కల్పనకు పెళ్లయిందా అని రాసింది. కల్పనెవరూ?

"ఎవరో కల్పన లెద్దురూ, దాని బ్రతుకు ఏమాతుందోనని భయపడ్డాను. హమ్మయ్య ఇంక బెంగ లేదు."

కల్పన గురించి చెప్పనే లేదు కళ్యాణి భర్తకి.

ఆంధ్ర సచిత్రవారపత్రిక 7-5-76 లో ప్రచురితమైనది.